## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల  బుధవారం 21 మే 2025  పేజీలు : 6 వెల : 2.00


# టూరిజం రంగాన్ని ప్రోత్సహించేందుకు

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష



టూరిజం రంగాన్ని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పహల్గామ్ దాడి తరువాత కశ్మీర్‌కు టూరిస్టుల సంఖ్య తగ్గడంలో ఈ వ్యవహారంపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది.జమ్ముకశ్మీర్‌కు టూరిస్టులను ఆకర్షించేలా పలు కార్యక్రమాలను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ కీలక సమావేశం నిర్వహించారు.ప్రధాని మోదీ అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది. పర్యాటక రంగంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు ప్రధాని మోదీ. ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆపరేషన్ సింధూర్ , పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల కారణంగా టూరిజం రంగం పై తీవ్ర ప్రభావం పడింది. అంతర్జాతీయ టూరిస్టుల సంఖ్య తగ్గింది. కశ్మీర్‌కు కూడా వెళ్లడానికి టూరిస్టులు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. దీంతో పర్యాటకులను ఆకర్షించడానికి తీసుకోవాల్సిన చర్యలపై మోదీ చర్చించారు.పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల కారణంగా జమ్ముకశ్మీర్‌లో పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం పడింది. కశ్మీర్‌లో టూరిస్టుల భద్రతపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కూడా ఇప్పటికే హొటల్ యాజమానులతో సమావేశమయ్యారు. కశ్మీర్ ప్రభుత్వానికి కేంద్రం నుంచి అన్ని విధాలా సహకారం ఉంటుందని మోదీ తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో పర్యటించడానికి వచ్చే ప్రతి పౌరుడికి రక్షణ కల్పిస్తామని కేంద్రం భరోసా ఇస్తోంది. దేశంలో టూరిజం ప్రాజెక్ట్‌ల పురోగతిపై కూడా అడిగి తెలుసుకున్నారు మోదీ. కేంద్ర టూరిజం శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ , సహాయ శాఖ మంత్రి సురేశ్ గోపి , కేంద్ర టూరిజం శాఖ కార్యదర్శి విద్యావతి ఈ సమావేశానికి హాజరయ్యారు.భారత్‌ను అంతర్జాతీయ టూరిజం మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలపాలని అధికారులకు మోదీ సూచించారు. అధ్యాత్మిక టూరిజం, స్వదేశ్ దర్శన్ లాంటి కార్యక్రమాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని కోరారు. అధ్యాత్మిక క్షేత్రాల్లో భక్తులకు వసతుల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. టూరిస్ట్ ప్లేస్‌లను మరింత అభివృద్ధి చేయాలన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తరువాత కశ్మీర్‌కు పర్యాటకులు తగ్గిన సంగతి వాస్తవమేనని కేంద్రం చెబుతోంది. ఇదే సమయంలో ప్రధాని మోదీ టూరిజం రంగంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించడం అందరి దృష్టిని ఆకర్షించింది.

# ఆడబిడ్డలకు అండగా

## కాంగ్రెస్ ప్రభుత్వం:సీఎం రేవంత్




తెలంగాణలో ఆడబిడ్డలను ఆర్థికంగా చేస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు కేటాయిస్తే వారే నిర్వహించుకుంటున్నారని, 600 ఆర్టీసీ బస్సులు మహిళలకు కేటాయించామని చెప్పారు. శిల్పారామం దగ్గర మూడున్నర ఎకరాల్లో 100 స్టాల్స్ ఏర్పాటు చేశామని.. మహిళలు ఆదానీ, అంబానీతో పోటీపడే విధంగా ఎదగాలన్నారు. ఒక ఆడబిడ్డ ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం, ఆ ప్రాంతం బాగుపడుతుందని తెలిపారు.”మహిళా పొదుపు సంఘాలకు గత ఏడాది 21వేల కోట్లు ఇవ్వగా , ఈఏడాది ఇప్పటికే రూ.15వేల కోట్లు బ్యాంక్ లింకేజీ పూర్తి అయింది. మా ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, కనీస మద్దతు ధర, సన్నాలకు రూ.500 బోనస్‌రూపంలో రైతులకు రూ.60 వేల కోట్లు ఖర్చు చేసింది. వరి వేస్తే ఉరే అన్న మాజీ సీఎం తన ఫామ్?హౌస్?లో మాత్రం సన్నాలు పండించిండు. సన్న వడ్లు పండించాలని చెప్తే నన్ను సన్నాసి అని విమర్శించిన్రు. పేద ప్రజలకు ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడం చూసి వాళ్లే సన్నాసులయ్యారు’ అని ఆయన అన్నారు. రెండు సీజన్లలో 2.80లక్షల టన్నుల సన్న బియ్యం పండించారని, ఇది దేశంలోనే రికార్డు అని తెలిపారు. ప్రతి నెలా 3.10 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, గృహజ్యోతి కింద 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్ అందజేస్తున్నామని ఆయన వివరించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# భూభారతితో భూవివాదాలకు

## శాశ్వత పరిష్కారం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కచ్చితమైన భూరికార్డులను రూపొందించడానికి ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపా రు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పోస్టుల భర్తీకి 10,031 వేల దరఖాస్తులు వచ్చాయని సోమవారం రిలీజ్ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 5 వేల లైసెన్స్?డ్ సర్వేయర్ల పోస్టులు భర్తీ చేయనున్నట్లు చెప్పారు. లైసెన్స్?డ్ సర్వేయర్ల శిక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 26 నుంచి గచ్చిబౌలిలోని సర్వే ట్రైనింగ్ అకాడమీలో 2 నెలల పాటు శిక్షణ ఉంటుందన్నారు. భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత చేయడం తప్పనిసరి చేశామని తెలి పారు.ఈ విధానాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తీసుకొచ్చేందుకు పెద్ద సంఖ్యలో సర్వేయర్ల అవసరాన్ని గుర్తించినట్లు చెప్పారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. టీజీఆర్ఏసీ (తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్) ద్వారా సర్వే రికా ర్డులను (మ్యాపులు) డిజిటలైజ్ చేస్తామని తెలిపారు. ప్రయోగాత్మకంగా నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండ లంలోని లింగాల గ్రామం, జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని తక్కలపల్లి, ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని పెద్దకోరుకొండి గ్రామాల్లో ఈ ప్రక్రియను 2 రోజుల్లో ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. ఈ డిజిటల్ మ్యాప్ లను ఎక్కడి నుంచైనా సులభంగా యాక్సెస్ చేయవచ్చని తెలిపారు. మ్యానువల్ పద్ధతుల కంటే వేగంగా, తక్కువ ఖర్చుతో కచ్చితమైన సమాచారం పొందొచ్చని పేర్కొన్నారు.

# నిత్య పెళ్లి కూతుర్ల మోసాలు

## 7 నెలల్లో 25 మంది మగాళ్లతో పెళ్లి





ఎదురుకట్నం ఇచ్చి మరీ పెళ్లి చేసుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్న మగాళ్లు ఉన్నారు. పెళ్లి కూతుర్ల కరువును ఆసరాగా చేసుకుని కొంతమంది మోసగత్తెలు దారుణాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో నిత్య పెళ్లి కూతుర్ల మోసాలు తరచుగా బయటపడుతున్నాయి. కొంతమంది అమ్మాయిలు. డబ్బుల కోసం పెళ్లి చేసుకుని.. అవకాశం దొరకగానే డబ్బు, సొమ్ముతో ఉడాయిస్తున్నారు. తాజాగా, మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌లో ఓ నిత్య పెళ్లి కూతురి బాగోతం బయటపడింది. ఆమె ఏకంగా 25 మందిని పెళ్లి చేసుకుని మోసం చేసింది. అది కూడా ఏడు నెలల్లో ఈ అచీవ్‌మెంట్ సాధించింది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే ఉత్తర ప్రదేశ్‌లోని మహారాణి గంజ్‌కు చెందిన అనురాధ కొన్ని నెలల క్రితం భర్తతో గొడవల కారణంగా మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌కు వచ్చేసింది. ఇక్కడకు వచ్చిన తర్వాత ఓ వాట్సాప్ గ్రూపు ద్వారా పెళ్లిళ్ల మోసాలకు పాల్పడే గ్యాంగ్‌తో సంబంధం ఏర్పడింది.ఆ గ్యాంగులోని సునీత, పప్పు మీనాలు.. 7 నెలల్లో 25 మంది మగాళ్లతో అనురాధకు పెళ్లి చేశారు. పెళ్లి తర్వాత సరైన టైం చూసుకుని అనురాధ డబ్బు, ఇతర సొమ్ముతో పారిపోయేది. దోచుకున్న దాన్ని గ్యాంగులోని వారు సమానంగా పంచుకునే వారు. రాజస్తాన్‌లోని సవాయ్ మాధాపూర్‌కు చెందిన విష్ణు శర్మను కూడా అలాగే మోసం చేశారు. తాను మోసపోయానని గుర్తించిన అతడు మే 3వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్టింగ్ ఆపరేషన్ చేసి మరీ అనురాధను పట్టుకున్నారు. మిగిలిన గ్యాంగు సభ్యుల్ని కూడా పట్టుకునే పనిలో పడ్డారు.

# జూన్ లో మూడు నెలల రేషన్..పంపిణీ చేయాలన్న కేంద్రం...




రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మూడు నెలల రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలన్న కేంద్రం ఆదేశాలతో సివిల్?సప్లై ఆఫీసర్లు రంగంలోకి దిగారు.వర్షాకాలంలో వరదలు, ఆహార ధాన్యాల నిల్వ, రవాణాలో ఇబ్బందుల నేపథ్యంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని అన్ని రాష్ట్రాల సివిల్ సప్లై ఆఫీసర్లకు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్‌సింగ్ లెటర్ రాశారు.మే 31లోగా లబ్ధిదారులకు రేషన్?అందించాలని, ఇందుకోసం ముందస్తు బియ్యం లిఫ్టింగ్, పంపిణీ ప్రక్రియలో ఎఫ్‌సీఐ గోడౌన్లలో తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# ఒకవైపు ఉద్యమాలు మరోవైపు చేరికలు



**-సుజాతనగర్ సిపిఎం మండల కమిట..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 20 (మన వార్త ప్రతినిధి)**

సుజాతనగర్ మండలం సుందరయ్య నగర్ లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సభ సిరిగిరి మురళి అధ్యక్షతన సిపిఎం జెండా పతాకాన్ని ఎగరవేసినటువంటి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు సుందరయ్య చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లర్పించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య సభను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా నాయకుడు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో అగ్ర గన్యులు సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య ది సంపన్న కుటుంబం అయినప్పటికీ రెడ్డి సామాజిక వర్గం నుండి వచ్చిన సరే ఎప్పుడు కూడా ఎక్కడ కూడా ఆ ఛాయలు కనపడకుండా ఒక సామాన్య జీవితాన్ని గడపడమే కాదు ఈ దేశంలో దోపిడికి గురవుతున్న వ్యవసాయ కూలీలు రైతులు కార్మికుల పక్షాన ఎర్రజెండా చేతపట్టి ఎన్నో పోరాటాలకి నాయకత్వం వహించిన గొప్ప వ్యక్తి పోరాటయోధుడు సుందరయ్య ని అన్నారు దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడమే కాదు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నికి నాయకత్వం సుందరయ్య వహించారని మంచి పార్లమెంటు సభ్యుడిగా ఎమ్మెల్యేగా చట్టసభల్లో గుర్తింపు పొందారని సుందరయ్య జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా పలు కుటుంబాలు సిపిఎం పార్టీ లో చేరిన వారికి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మద్దెల పున్నమ్మ మంచాల శ్రీనివాస్ బండి కళావతి ఎస్.కెమదార్ సాహెబ్ అన్వర్ ఖాజామియా బండి పోట్టయ్య వారికి ఎర్ర కండవ కప్పిన పార్టీలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు నర్రా శివరామకృష్ణ కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ కొండ కృష్ణ బచ్చులకూర శ్రీనివాస్ గూని నాగచందర్ నల్లగొపు పుల్లయ్య వీర్ల సత్యం ఉడుగుల శ్రీకాంత్ బాలు వెంకటేశ్వర్లు బాణోత్ జ్యోధిరామ్ మద్దెల శ్రీలక్ష్మి మద్దెల ప్రసాద్ కొరుబోయిన నాగేశ్వరావు చింతల శ్రీను చింతలపూడి సాయి కొమరె రెడ్డి కొలహాలం శ్రీధర్ రాజు చేతుల సుందర్ నల్లగొర్ల వేణు సిరిగిరి భాస్కర్ బాలు భద్రమ్మ కొండపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కుల పంపిణీ



**మల్యాల. మే 20(మన వార్త ప్రతినిధి)**
చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మల్యాల మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను నేడు పంపిణీ చేశారు. మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు ఈ సందర్భంగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, దారం ఆది రెడ్డి ,వెల్మ లక్ష్మారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగ రెడ్డి, తొట్ల చంద్రశేఖర్, మేక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణ చారి, సంత ప్రకాష్ రెడ్డి, కనకట్ల జలంధర్ ,స్వామి రెడ్డి ,సతీష్ రెడ్డి, కటుకూరి ప్రశాంత్ , నక్కా అనిల్, ముప్పారపు సాగర్, బివి రమణ, కిషన్ రెడ్డి , వెంకటేష్, కట్కం వినయ్, శ్రీ కోటి శ్రీకాంత్, ఎండి ఇమామ్, ప్రసాద్, చెట్పల్లి, నరేష్ ,మల్లయ్య, మరాఠి గంగారెడ్డి, దిండు ప్రవీణ్ ,రామగిరి మురళి , శ్రీకాంత్, చిరుత మారుతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభం

**నార్సింగి మే 20 (మన వార్త ప్రతినిధి నరేందర్)**





ప్రభుత్వ ఉపాధ్యాయులకు నార్సింగి మండల కేంద్రంలో ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం మొదలైంది. శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ గంగాబాయి, నోడల్ ఆఫీసర్ రామకృష్ణ ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని.. వృత్తివిద్య సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ఎంఈఓ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో లబ్ధి చేకూరుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. విద్యార్థుల వెనుకబాటుకు కారణాలను అన్వేషిస్తూ.. వాటిని అధిగమించడానికి ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యూహాలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. ఐదు రోజులపాటు ఉపాధ్యాయులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మండల పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

## తెలంగాణ మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

**మే 20(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో నేటి నుండి ఐదు రోజులపాటు నిర్వహించే ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పుష్పవేని ప్రారంభించారు, ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు రాజు మహేష్ లు తెలుగు,ప్రమోద్ రమేష్ లు ఇంగ్లీష్ , బాలరాజు నరేష్ లు గణితం సబ్జెక్టులలో , శిక్షణ ఇవ్వనున్నారు ఈ సందర్భంగా శిక్షణ తరగతులను ఎంఈఓ పుష్పవేణి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని, వృత్తి విద్య సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, ఆమె సూచించారు విద్యార్థుల వెనుకబాటుకు కారణాలను అన్వేషిస్తూ వాటిని అధిగమించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు ఐదు రోజులపాటు ఉపాధ్యాయులు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో అన్ని ఏర్పాటు చేశామన్నారు, పాఠశాల విద్యార్థుల నమోదును పెంచేలా కృషి చేయాలని విద్యార్థులు అందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించాలని ఆమె తెలిపారు,

# రాజన్న సేవలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ , మే 20 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ,స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తో కలసి స్వామివారిని దర్శించుకొనేందుకు ఆలయంలోకి చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు స్వస్తి వేద మంత్రాలతో స్వాగతం పలికినారు,స్వామివారిని దర్శనానంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా. ఈవో వినోద్ శేష వస్త్రాలు కప్పి లడ్డు ప్రసాదాలు అందజేశారు.తర్వాత ఆలయ ఆవరణలో వేములవాడ నుంచి ముంబై వెళ్లేందుకు రెండు ఏసీ ఆర్టీసీ బస్సులు ప్రారంభించారు.

# బోయిన్పల్లి మండల సెస్, ఏ, ఏ, ఈ, కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



**-మండల కేంద్రంలో వీధిలైట్ల వ్యవస్థను మెరుగుపరచండి...**
**-సెంట్రింగ్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయండి,మండల సిపిఎం పార్టీ డిమాండ్...**
**వేములవాడ , మే 20 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో వీధిలైట్ల వ్యవస్థ పూర్తిగా అద్వాన స్థితిలో ఉంది. పేరుకే మండల కేంద్రం తప్ప సాయంత్రం వేళ పూర్తిగా మండల కేంద్రంలో కార్ చీకట్లు కమ్ముకుంటున్నాయి. మండల కేంద్ర ప్రజలు సాయంత్రం వేళ చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించిన మండల కేంద్రంలో వీధిలైట్ల వ్యవస్థను మెరుగుపరచలేదు. మరి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ రావాలి మార్పు రావాలని నినాదంతో అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తికావస్తున్న కూడా మరి మండల కేంద్రంపై పాలకవర్గాలు మరియు సెస్ డైరెక్టర్ మరియు ఏ, ఏ, ఈ, దృష్టి కరించి వీధిలైట్ల వ్యవస్థను మరింత మెరుగుపరిచి మండల కేంద్రంలో పూర్తిస్థాయిలో హై మస్ లైట్లు ఏర్పాటు చేయాలని మండల కేంద్ర ప్రజల తరఫున పత్రిక ముఖంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానికులు బొజ్జ శీను, గుంటి జలంధర్, బో జ్జ తిరుపతి, మునీందర్, బొజ్జ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం...



**వెంకటాపురం, మే 20 (మనవార్త )** వెంకటాపురం మండలం జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి బట్ట నాగేందర్. వెంకటాపురం మండలంలోని వీరభాద్రవరం గ్రామానికి చెందిన రానిబోయిన ప్రభాకర్ ( 35 )రోడ్డు ప్రమాదంలో గత అయిదు రోజుల క్రితం చనిపోయాడు.తండ్రిని కోల్పోయిన పిల్లలను,కుటుంబాన్ని పరామర్శించి దిశ దిన కర్మల నిమత్తం 8000 రూపాయలు,50 కేజీలా బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు, వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్.అతని భార్య శిరీష, కుమార్తెలు ప్రణీత ( 8 ) జస్విత్రశ్రీ ( 6 ) లా కుటుంబనికి ఆర్థిక సహాయం చేయాలనీ తెలుసుకున్న రోడ్డు ప్రమాదంలో రాని బోయిన ప్రభాకర్ కుటుంబానికి గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు ఆర్థిక సహాయం చేసారు.అనాధనైన పిల్లలకు అండగా నిలవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సందీప్, కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, మంచర్ల రమేష్,బట్ట పురుషోత్తం, కుంట రఘుబాబు. బండ సాంబం. బంద శ్రీకాంత్. కాసుల చారి. మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

# రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలి



**రామాయంపేట మే 20 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
అనుకున్న గడువు కంటే ముందుగానే వర్షాలు కురిసే నేపథ్యంలో విత్తన డీలర్లు రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలను నిల్వ చేసుకోవాలని ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ డీలర్లను ఆదేశించారు, రామాయంపేటలోని పలు దుకాణాలలో ఆయన తనిఖీలు నిర్వహించారు,వచ్చే సీజన్కు సరిపడా ఎరువులు విత్తనాలను ముందస్తుగానే నిల్వ చేసుకొని రైతులకు అందుబాటులో ఉంచాలని విత్తన చట్టం ప్రకారం ఎరువుల చట్టం ప్రకారం లోబడి మాత్రమే వ్యాపారం నిర్వహించాలని, నియమ నిబంధనలు అతిక్రమించినట్టయితే చర్యలు తప్పవని చరించారు, రైతులు ఆదికృత లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను ఎరువులను కొనుగోలు చేయాలని కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలని, బిల్లును సీజన్ చివరి వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని, కొందరు గ్రామాల్లో పర్యటిస్తూ విత్తనాలను కానీ ఎరువులను గాని అమ్మడానికి ప్రయత్నిస్తే అలాంటి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని, వారి వద్ద ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని, రైతులకు సూచించారు.

# మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు



**చిన్న శంకరం పేటమే 20(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలోని 29 గ్రామపంచాయతీలో గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఉపాధి పనులు జోరుగా సాగుతున్నాయి, గవలపల్లి గ్రామంలో రెండు వారాలుగా ఫిష్ పాండ్ పనులు నిర్వహిస్తున్నారు, ఉపాధి పని నిర్వహిస్తున్న ప్రదేశంలో కూలీలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు, గవలపల్లి లో చేపట్టిన ఫిష్ పాండ్ పనులలో సుమారు 100 మంది వరకు కూలీలు పనులు చేస్తున్నారు, ఉపాధి పనులను ఏపీఓ రాజ్ కుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామపంచాయతీలో ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని కూలీలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కూలీలకు నీడ కల్పించేందుకు టెంటు, త్రాగునీరు, తోపాటు ఫస్ట్ ఎయిడ్ కిట్టు, ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు, మండలంలో సుమారు 2200 మంది కూలీలు పనిచేస్తున్నారని నూతనంగా పనులకు వెళ్లే వారికి కూడా ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందని, ప్రజలు ఎన్ని రోజులు పని చేస్తామన్న పనులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ భూమా గౌడ్.

# వేములవాడలో హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర



**వేములవాడ , మే 20 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దక్షిణ కాశీ వేములవాడలో హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ సేవా సమితి ప్రతినిధి మొట్టల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవనసుతుడి శోభాయాత్ర సందర్భంగా నగరేశ్వర ఆలయం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న హనుమాన్ దీక్షదారులతోపాటు భక్తులు జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ, నృత్యాలతో వేములవాడ పట్టణంలోని అన్ని పురవీధుల గుండా భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర చేపట్టారు. స్వాములకు వీధి వీధినా మహిళలు భక్తులు మంగళహారతులతో ఘనంగా స్వాగతం తో పాటు అభిషేకాలు నిర్వహించారు. శోభాయాత్ర లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, టౌన్ సిఐ వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**నార్సింగి మే 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)** నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యెన్నం రాజేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అనంతరం ఆయన చేతుల మీదుగా. మండలానికి చెందిన 5 గురు లబ్ధిదారులకు 2 లక్షల 19 వేల రూపాయిల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఒక వరం లాంటివని, వాటిని లబ్దిదారులకు పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. చెక్కులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంజూరుకు కృషి చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఆరోగ్యశ్రీ ఐదు లక్షల రూపాయలు ఉండేదని పేదవారు కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడేవారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం జరిగిందని, ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఫిషెర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మండల నాయకులు రాజేష్, జహీర్, మోతీలాల్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న నేతి శ్రీనివాస్ దంపతులు



**గజ్వేల్ మే 20 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులతో కలిసి మంగళవారం కాళేశ్వరం శ్రీ సరస్వతి పుష్కరాల్లో పాల్గొని త్రివేణి సంగమం లో పుణ్య స్నానం చేసిన లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నేతి శ్రీనివాస్ దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, పవిత్ర నది స్నానం చేయడం ఒక అపురూప ఘట్టం అని, పుష్కర సమయంలో నది స్నానం ఆచరించడం మహా పుణ్యం అని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.

## ఆర్విఎం ఆస్పత్రిలో అరుదైన చికిత్స విజయవంతం



**-అన్నవాహిక నుండి త్రిభుజాకారంలో ఉన్న ఎముక తొలగింపు...**

**-ఆనువత్రి సీఈఓ దేవరకొండ శ్రీనివాస రావు..**

**గజ్వేల్ మే 20 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా, ములుగు మండలం, లక్ష్మక్కపల్లి ఆర్విఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆర్విఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాల సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గజ్వేల్ నియోజకవర్గం, ఇటిక్యాల గ్రామానికి చెందిన తాడూరి యాదగిరి(65) గత మంగళవారం ఓ శుభకార్యంలో పాల్గొనగా, ఆ విందులో ఆహారం భుజించే సమయంలో అనుకోకుండా త్రిభుజాకారంలో ఉన్న ఎముక మింగేశాడు. ఈ క్రమంలో ఆ ఎముక గొంతు ద్వారా అన్నవాహిక వద్దకు వెళ్లి నిలిచిపోయింది. దీంతో ఆయన శ్వాసపరమైన ఇబ్బందులు ఎదుర్కోవడం, ఆహార సమస్య తలెత్తడం, కడుపునొప్పి తీవ్రమవడం తదితర సమస్యలు ఉత్పన్నమవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆర్విఎం ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. వెంటనే స్పందించిన సంబంధిత విభాగం హెచ్ఓడి డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ గ్యాస్ట్రో ఎ%శీ%టరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్, డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ వరుణ్, డాక్టర్ భావన, డాక్టర్ శ్రీనివాస్ బృందం రోగి యాదగిరికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అన్నవాహిక చివరలో త్రిభుజాకారంలో ఉన్న ఎముక ఉన్నట్లు గుర్తించారు. రోగి యాదగిరి అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి అధునాతనమైన వైద్యం గ్యాస్ట్రోస్కోపీలో నూతన సాంకేతికతను వినియోగించి ఓవిఎస్కో చికిత్స ద్వారా వైద్యుల బృందం సురక్షితంగా ఎముకను తొలగించింది. సమర్థవంతంగా ఆపరేషన్ పూర్తి కావడం, రోగికి తక్షణ నొప్పి నివారించడంతో సులభంగా ఆహారం తీసుకోవడం జరుగుతుంది. ఆపరేషన్ విజయవంతం కావడంతో ఆసుపత్రి యాజమాన్యానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే తమ ఆసుపత్రిలో అపార అనుభవం, నిష్ణాతులైన వైద్యులచే ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ యాకయ్య, సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ముఖ్యంగా రోగి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించగా, లాభాపేక్షతో కాకుండా సేవాభావానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రూ 15 లక్షల ఖర్చు అయ్యే ఈ ఆపరేషన్ ఉచితంగా నిర్వహించినట్లు వారు వివరించారు.

## సురేంద్రపురిలో శ్రీ హనుమాన్ దివ్యోత్సవ 22వ వార్షికోత్సవం




**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం శ్రీ కంచికామకోటిపీఠం సురేంద్రపురి పంచముఖ హనుద్వీశ్వర దేవస్థానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆలయ సూపర్వైజర్లు పాల్గొని మాట్లాడుతూ ఆలయ చైర్మన్ కుందా ప్రతిభ ఆదేశాల మేరకు ఈనెల 22 గురువారం రోజున ఉదయం 6 గంటలకు మూలమూర్తులకు పంచామృత నిజాభిషేకం మరియు అలంకరణ సహస్రనామార్చన మాలవిరమణ , ఉదయం 9 గంటల 30 నిమిషాలకు నవగ్రహ హోమము , మూల మంత్ర దేవతా హోమం , శ్రీమాన్యుసూక్త హోమం , రుద్ర ఆవాహనం , బలి ప్రధానం పూర్ణాహుతి.. ఉదయం 11 గంటలకు శ్రీ సువర్చలా సహిత పంచముఖ హనుమంతునికి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును. మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు. గురువారం రోజు సాయంత్రం 6 గంటల నుండి కోలాట , భజనలు , బాణాసంచా వెలుగుల నడుమ స్వామివారల కళ్యాణ సేవా మరియు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని సురేంద్రపురి సకల దేవతల సన్నిధి ఆలయ చైర్మన్ కుందా ప్రతిభ ఆదేశాల మేరకు ఇట్టి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని , ఇట్టి అవకాశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు సురేంద్రపురి దేవస్థానానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆలయ సూపర్వైజర్లు నరసింహారావు రమేష్ తెలిపారు.

## వేములవాడ నుంచి ముంబాయి వెళ్ళే ఏసీ స్లీపర్ బస్సు సర్వీసులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**-ప్రజల అభీష్టం మేరకు ముంబై కు లహరి ఏసి స్లీవర్ బస్సు సర్వీసు, రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్..**

**వేములవాడ , మే 20 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ప్రజల అభీష్టం మేరకు ముంబై కు లహరి స్లీపర్ బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం వేములవాడ చెరువు కట్ట గుడి ప్రాంగణం వద్ద వేములవాడ నుంచి ముంబై వరకు వెళ్లే రెండు ఏసీ బస్సులను రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పూజ చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,సీటు 1500 రూపాయలకు, పిల్లలకు బెర్త్ 1600, సీట్ 1230 రూపాయలకు టికెట్ ఉంటుందని , పట్టణ వాసులు ఈ సర్వీసు ను వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ముంబై లో ఉన్న తెలంగాణ బిడ్డల ప్రయాణంకి ఇబ్బంది కలగవద్దని అక్కడి ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు బస్సు ప్రారంభం చేసుకున్నామనీ,ఈ బస్సు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారనీ రాబోయే కాలంలో జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కి ప్రతి పుణ్యక్షేత్రం నుండి బస్సులు వేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయనీ మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో మహిళలకు మహా లక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం తో పాటు ఈపథకం విజయవంతం కావడానికి కష్టపడుతున్న ఆర్టీసీ డ్రైవర్ లు ,కండక్టర్ కు ,సిబ్బంది సంక్షేమానికి కట్టుబడుతూనే సంస్థ అభివృద్ధి దిశగా పని చేస్తున్నామని,ఆర్టీసీ లో కొత్త నియామకాలు ,కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.అంతకుముందు మంత్రి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రాజన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్సు ప్రారంభించిన అనంతరం ఆలయ ప్రాంగణం నుండి వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వరకు అదే బస్సులో ప్రయాణించీ ముంబై వెళ్ళే ప్రయాణికులకు, పట్టణ ప్రజలకు స్థానిక ప్రజలకు ముంబై లో ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పి మహేష్ బి.గీతే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు , ఆర్టీసీ రీజనల్ మేనేజర్లు డిపో మేనేజర్లు,ప్రజలు, ప్రయాణికులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో విడత సామాజిక తనిఖీ నిర్వహించిన అధికారులు




**నార్సింగిమే 20(మన వార్త ప్రతినిధి నరేందర్)** నార్సింగి మండలం కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 4 వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎంపిడిఓ ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ రావు, ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. మండల ప్రత్యేక అధికారి దామోదర్, డీవీఓ శ్రీహరి గౌడ్, జేక్యూసీఓ అరుణ, హెచ్ఆర్ రాజేందర్ రెడ్డి, ఎస్.ఆర్.పీ తిరుపతి తనిఖీ లో పాల్గొన్నారు. తనిఖీ అనంతరం డీఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మండలంలోని మొత్తం 9 గ్రామ పంచాయితీలకు సంబంధించిన ఉపాధి హామీ పనులకు సంబంధించి లెక్కలు చూసామని తెలిపారు. సంవత్సర కాలానికి 3, కోట్ల 75 లక్షల, 47వేల,382 రూ పనులు జరిగాయని అందులో కూలీలకు 3,37,19657 రూ కూలీలకు పోగా 4,25,728 రూ పనులకు సంబంధించిన వస్తువులకు ఖర్చు అయ్యిందని అన్నారు. తనిఖీ లో పలు విషయాలు తమ దృష్టికి వచ్చాయని, ముఖ్యంగా కొన్ని చోట్ల జాబ్ కార్డులు డబల్ వచ్చాయని వాటిని వెంటనే తొలగించాలని ఆయన ఆదేశించారు, ఒకరి కార్డు పై మరొకరు పనులు చేస్తున్నారని, అలా జరగకుండా చూడాలని, బినామీల ను అరికట్టాలని అన్నారు. ఎంపిడిఓ, పంచాయితీ కార్యదర్శులు, ఎఫ్ఏ, టీఏ లు పని ప్రదేశాలను వారంలో కనీసం 3-4 సార్లు సందర్శించాలని, మస్టర్ రిజిష్టర్ లో సంతకాలు పరీక్షించాలని, తాము సంతకాలు చేయాలని, మస్టర్ లో దిద్దుబాట్లు ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఉపాధి పనులు నిర్వహించే భాధ్యత గ్రామ పంచాయితీలదేనని, జీఓ 15 లో అందరి భాధ్యతలు వివరంగా ఉన్నాయని, దాని పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. 7 రకాల ఫైళ్లు సక్రమంగా నిర్వహించాలని, కొన్ని చోట్ల కూలీలకు అదనంగా డబ్బులు చెల్లించినట్లు తమ దృష్టికి వచ్చిందని, సరి చేసుకోవాలని ఆదేశించారు. మండలంలో దాదాపు 80 శాతం చెట్ల పరిరక్షణ జరిగిందని, రాబోయేది వర్షా కాలం కాబట్టి ఎండిన చెట్ల వద్ద కొత్త మొక్కలను నాటి 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ రోజువారీ కూలీ 307 రూ ఉందని, మన జిల్లా లో సగటున 235 రూపాయి లే వస్తుందని, చేస్తున్న పనులను నిర్దేశించిన కొలతల ప్రకారం లోతు , ఎత్తు, పొడువు సరిగ్గా చేస్తే కూలీ పెరుగుతుందని, కూలి కనీసం 300 రూ రాబట్టుకోవాలని అన్నారు. పని ప్రదేశాల్లో నీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అమర్చే భాధ్యత గ్రామ పంచాయితీల దేనని, తప్పకుండా సమకూర్చాలని ఆదేశించారు. కొన్ని తప్పిదాల వల్ల 21,913 రూ రికవరీ కి ఆదేశించడం జరిగిందని 20 వేలు జరిమానా విధించడం జరిగిందని, సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని, తెలిపారు. మరో విడత సామాజిక తనిఖీ వరకు తప్పులను సరిదిద్దు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామ పంచాయితీ ల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ లు హాజరయ్యారు.


## మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మే 20 (మన వార్త ప్రతినిధి)**

ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసాలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మెన్ అరెకపూడి గాంధీతో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మెషిన్లను పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ఇంట్లోనే మైనారిటీ మహిళలకు ఉపాధి కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీకాంత్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పద్మారావు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఎల్లమ్మ దేవి ప్రతిష్ట ఉత్సవాలు



**-హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మదనవల్లి.. రోహిత్,**

**చిన్న శంకరంపేట మే 20 (మన వార్త ప్రతినిధి నరేందర్)**


చిన్న శంకరంపేట మండలంలోని అంబాజీపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో భాగంగా నేడు కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగ నిర్వహించారు, కళ్యాణోత్సవానికి హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ కు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు, అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, వర్షాలు సమృద్ధిగా కురిసే రైతులంతా కూడా సంతోషంగా ఉండాలని పాడిపంటలు బాగుండాలని రైతుల కళ్ళల్లో ఆనందం కనిపించే విధంగా అమ్మవారు కరుణించాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సానా సత్యనారాయణ, జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజు రెడ్డి, పడాల సిద్ధిరాములు, జీవన్, రమేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్సేనారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు,సాన సురేందర్, గౌడ సంఘం నాయకులు పోచ గౌడ్, నారా గౌడ్, చంద్ర గౌడ్, రవి గౌడ్, మల్లేష్ గౌడ్, మోహన్ నాయక్, రాజ్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి



**హనుమకొండ మే20(మనవార్త ప్రతినిధి):**వివిధ బ్యాంకులు జిల్లాకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యఅన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని వివిధ బ్యాంకుల అధికారులు,వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లక్ష్యం రూ. 7413 కోట్లు కాగా ఇందులో రూ. 6214 కోట్లు బ్యాంకుల వారీగా వితరణ జరగగా ఇప్పటివరకు చేరుకున్న ఆర్థిక లక్ష్యాలు, వ్యవసాయ,వ్యవసాయేతర, పరిశ్రమలు, ఆర్ సెటి,పీఎంఈజీపీ, ఆర్థిక అక్షరాస్యత, డీఆర్డీఏ,మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ, బ్యాంకులవారీగా అందించిన రుణాలు,ఆర్థిక చేరిక లక్ష్యాల ప్రణాళిక,తదితర అంశాలపై బ్యాంకర్లతో సమీక్షించారు.సమీక్ష సమావేశం అనంతరం జిల్లా సంప్రదింపుల కమిటీ ఛైర్మన్,జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ దామెర మండలానికి సంబంధించి బ్యాంకును ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు.వార్షిక ఋణ ప్రణాళిక ఆధారంగా బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు.జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు పురోభివృద్ధి సాధించడానికి బ్యాంకు లింకేజీ రుణాలను అందించాలన్నారు.జిల్లా ఇన్చార్జి ఆదనపు కలెక్టర్ మేన శ్రీను మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులు లింకేజీ రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరించాలని కోరారు.సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్,నాభార్డ్ ఏజీఎం చైతన్య రవికుమార్, ఆర్.బి.ఐ.తానియా,జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఇతర అధికారులతో పాటు జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ని కలిసిన రాజభద్రయ్య



**హనన్ వర్తి వేం 20(వంనవార్త ప్రతినిధి):**ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య మంగళవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య తాను 2004 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో క్రీయాశీల రాజకీయాల్లో పనిచేశానని గుర్తు చేస్తూ,తనకు నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు మొదటి నుండి పనిచేసిన వారి వివరాలు కాంగ్రెస్ అదీష్టానం, ముఖ్యమంత్రి వద్ద ఉన్నాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన వారికి,ఎన్నికల సమయంలో పదవులను త్యాగం చేసిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల మణిదీప్,కొండల్ రెడ్డి, దేవేందర్, కిరణ్ సాయి, శివ,బొడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తాయాత్ర విజయవంతం చేయాలి..



**జమ్మికుంట, మే 20( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ లో రేపు నిర్వహించే హిందూ ఐక్యత కోసం తలపెట్టిన హిందూ ఏక్తా యాత్ర ను విజయవంతం చేయాలని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ పిలుపునిచ్చారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించే యాత్రలో కేరళ కళాబృందాలు వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో వేలాదిమందిగా స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ యాత్రను విజయవంతం చేయాలన్నారు. జమ్మికుంట, ఇల్లంతకుంట మండలాలలో కార్యకర్తలు మరియు హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు,ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి కోరారు.

### అనాధ బాలికలకు పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులో ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**-ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి...**
**-ఒక ప్రకటనలో వెల్లడించిన జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
అనాధ , పాక్షిక అనాధ , నిరుపేద , తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైన , అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికల కొరకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా 2025 -26 సంవత్సరంనకు హైదరాబాదులోని దుర్గాబాయి దేశముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన ఆసక్తిగల బాలికలు తల్లి దండ్రుల మరణ ధ్రువీకరణ పత్రం తోపాటు కులం ధ్రువీకరణ , ఆదాయ ధ్రువీకరణ , స్టడీ సర్టిఫికెట్ , బోనఫైడ్ సర్టిఫికెట్ లతో రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కొరకు భువనగిరి జిల్లా లోని బాల రక్షా భవన్ , మహిళా శిశు సంక్షేమ శాఖ , ఓల్డ్ మున్సిపల్ కాంప్లెక్స్ , ఓల్డ్ బస్టాండ్ , సెల్ ఫోన్ నెంబర్లు 9573727033 - 9701182 198 లకు సంప్రదించవలెనని కోరారు.

## తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ జాతరను జయప్రదం చేద్దాం



**-రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**
**-హైదరాబాద్ జలవిహార్ రజతోత్సవ సభకు తరలిరావాలి...**
**-టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా....**
**వేములవాడ మే 20 (మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్)**
తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సంబరాల పోస్టర్ ను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా మంగళవారం యూనియన్ ప్రతినిధుల మధ్య ఆవిష్కరించారు.తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభ కు జర్నలిస్టు సమాజం పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపునిచ్చారు. టీజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 31 వ తేదీన 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం టీజేఎఫ్ రజతోత్సవాల సంబంధిత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2001 మే నెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజెఎఫ్ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి రాష్ట్రం సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. టీజెఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు, పూర్తి అవుతున్న సందర్భంగా హైదరాబాద్ లోని జలవిహార్ లో 'జర్నలిస్ట్ ల జాతర 'ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతారన్నారు. హైదరాబాదులోని జలవిహార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టు సోదరులు హాజరుకావాలని కోరారు. టీయూడబ్ల్యూజే -%ఎ%143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టెంజు జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్ కుమార్, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, యూనియన్ సీనియర్ ప్రతినిధులు గరదాస్ ప్రసాద్, పరకాల ప్రవీణ్, చల్ల ప్రసాద్ రెడ్డి తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంగల శ్రీనివాస్ తో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.

## బండసోమరం గ్రామంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్నిల కళ్యాణ మహోత్సవం



**-అమ్మవారికి ఘనంగా బోనాలు..మొక్కులు చెల్లింపు..**
**-ఎల్లమ్మ తల్లికి వడి బియ్యం సమర్పించుట..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండ సోమారం గ్రామంలో మంగళవారం రోజు రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్నిల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా గ్రామంలోని మహిళలందరూ పెద్దఎత్తున బోనాలు ఏర్పాటు చేసి ఎల్లమ్మ తల్లికి సమర్పించడం జరిగింది. కళ్యాణ అనంతరం అమ్మవారికి వడి బియ్యం పోయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి 3వ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దీనితో గ్రామంలో సందడి వాతావరణంతో పాటు కుటుంబాలలో బంధు మిత్రులతో ఆనంద కులాహలం నెలకొంది. అమ్మవారికి కోళ్లు మేకలను సమర్పించి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , రావి సుమలత వెంకటరెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్లు నానం పద్మ కృష్ణ , రావి శ్రీహితి రాజేందర్ రెడ్డి , కాటిక అనుజారాణి జంగయ్య , సురపంగ మాధవి ఐలయ్య , రాజు , గ్రామ మాజీ ఉపసర్పంచ్ యాట రాజు , బురుగు లక్ష్మారెడ్డి , నల్లమాసు అశోక్ , రాజు , శివరాజు , స్వరూప స్వామి , భాస్కర్ , మజ్జిగ లక్ష్మీ కిష్టయ్య , దంతూరి శ్రీనివాస్ , బురుగు భగవంతు రెడ్డి , సొల్లేటి కిష్టయ్య తుమ్మల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఉనికి కాపాడుకోవడానికి ప్రభుత్వం పై ఆరోపణలు



**గజ్వేల్ మే 20(, మన వార్త ప్రతినిధి జీ మురళి)**
బిఆర్ఎస్ నాయకులు ఉనికి కాపాడుకోవడానికి ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం తగదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ ఏఎం సి సమావేశంలో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు బాగుంటేనే అందరూ బాగుంటారు అని నమ్మి రైతు పండించిన ప్రతి వడ్లగింజను సీఎం రేవంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సర్కార్ కొనుగోలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయడంతో పాటు రైతు ఖాతాల్లోకి డబ్బులు కూడా వేగంగా జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు లాభం చేకూర్చే ఉద్దేశ్యం ఉంటే చక్కని సలహాలు ఇవ్వాలని, అంతేగాని గతంలో కన్నా వేగంగా జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను తప్పు పట్టడం సరికాదన్నారు. వడగళ్ల వాన పలుచోట్ల కురిసిన సందర్భాల్లో ఆలస్యం జరిగిందే తప్ప మిగతా అన్ని ప్రాంతాల్లో పటిష్టంగా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయన్నారు. రైతులను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడానికి ప్రయత్నించడం ప్రతాపరెడ్డికి తగదన్నారు. గజ్వేల్ మండలంలో ఐకెపి ద్వారా 8 కొనుగోలు కేంద్రాలలో 1202 నంది రైతుల నుండి 53,340 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, 660 మంది రైతులకు రూ. 7. 07 కోట్ల డబ్బులను చెల్లించడం జరిగిందన్నారు. పిఎసిఎస్ ద్వారా నిర్వహిస్తున్న కొనుగోలు 10 కేంద్రాల్లో ఇప్పటివరకు 610 మంది రైతుల నుండి, 32,662 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయడంతోపాటు రైతులందరికీ రూ. 7.57 కోట్ల మొత్తాన్ని చెల్లించినట్టు తెలిపారు. ఇదే విధంగా అన్ని మండలాల్లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రతాప్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకొని రైతులకు మేలు చేయడానికి ప్రభుత్వానికి సూచనలు చేయాలన్నారు. సమావేశంలో ఏం సి డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి, నర్స గౌడ్, యాదగిరి, ఏఎం సి కార్యదర్శి జాన్ వెస్లీ, ఏపిఎం దుర్గాప్రసాద్, పిఎసిఎస్ సిబ్బంది బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 2 .50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశాం



**-రైతులు ఖాతాల్లో 500 కోట్లు జమ..ధాన్యం కొన్న 48 గంటలలోగా సొమ్ము రైతు ఖాతాలో జమ...**
**-చివరి గింజ వరకు కొనుగోలు చేసి తీరుతాం..జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
మంగళవారం రోజు కలెక్టర్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి లతో కలిసి వలిగొండ మండలంలో పర్యటించారు. ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెల్వర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా లేకపోవడంతో అధికారులను సిబ్బందిని అదనంగా నియమించారు. అంతేకాకుండా హమాలీల కొరత లేకుండా సంఖ్య పెంచుతూ లారీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశారు. 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అకాల వర్షాలు ఉన్నాయన్న సూచనలతో జిల్లాలోని 35 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లలను వేగవంతం చేశారు. రైతులు అధర్యపడవద్దని అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రైతులు అధైర్య పడవద్దని , ఆరు గాలం కష్టించి పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని , చివరి ధాన్యం గింజ కొనుగోలు వరకు నిర్విరామంగా కృషి చేస్తామని రైతులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అధికారులు ధాన్యం కొనుగోలు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపల్లి గ్రామంలో హనుమాన్ శోభయాత్ర



**జమ్మికుంట, మే 20( మన వార్త ప్రతినిధి ):**
జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామంలో హనుమాన్ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారికి గణపతి పూజ పుణ్యా వచనం, కలశ పూజ నిర్వహించి హనుమాన్ స్వామివారిని రథంపై ప్రతిష్టించి గ్రామ పురవీధుల గుండా జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో శోభ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ పాపయ్యపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి శ్రీ అభయాంజనేయ స్వామి శోభయాత్రను నిర్వహించడం జరుగుతుందని, మండల దీక్ష, అర్ధ మండల దీక్ష వేసుకొని ఎంతో నిష్ట నియమాలు పాటిస్తూ కఠోర దీక్ష చేస్తూ ఈ శోభాయాత్రను నిర్వహించడం జరుగుతుందని గ్రామంలోని పాడిపంట గుడ్డు గోదాతో తులతూగుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ స్వాములు గుండెకారి మధు,నరసింగరావు, శంకర్ ,హరీష్, మనోహర్రావ్,శివ, రాకేష్, పవన్ ,నాగరాజు, నరేష్, అనిల్ ,వినోద్ భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెండు నెలల క్రితం తప్పిపోయిన మహిళ శవం లభ్యం



**చిన్న శంకరం పేట మే 20 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
గత నెల మార్చి లో చిన్న శంకరంపేట మండలంలోని భాగీర్తిపల్లి గ్రామంలో జరిగిన బీరప్ప జాతరకు నిజాంపేట మండలం రజాక్ పల్లి గ్రామానికి చెందిన బాల మల్లవ్వ జాతరకు వచ్చి తప్పిపోవడంతో గత మార్చినెల 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈరోజు సూరారం గ్రామ అటవీ ప్రాంతంలో శవాన్ని గమనించిన గ్రామస్తులు పోలీసులకు తెలపడంతో ఎస్ఐ నారాయణ గౌడ్ పోలీసులతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి శవాన్ని పరిశీలించి గత మార్చి నెలలో మిస్సింగ్ అయిన బాలమల్లవ్వగా పోలీసులు గుర్తించి పోస్టుమార్టం నిర్వహించి మృతురాలి కుమారుడు వజ్జే శ్రీరామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

## కోళ్ల మద్దిలో పట్టుపురుగులు కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**గంభీరావుపేట. మే 20 మన వార్త ప్రతినిధి.**
మల్బరీ సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి:లెక్టర్ సందీప్ కుమార్ కోళ్లమద్దిలో పట్టుపురుగుల కేంద్రం పరిశీంచిన మల్బరీ సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలోని పట్టు పురుగుల పెంపకం కేంద్రంలోని ఆవరణ, మొక్కలు, బిల్డింగ్ మొత్తం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. కోళ్లమద్ది గ్రామంలోని పట్టు పురుగుల పెంపకం కేంద్రం వినియోగంలోకి వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమి మరియు చెట్లు అన్యాక్రానంతం కాకుండా చూడాలని సూచించారు. ముందుగా నీటి సౌకర్యం కోసం బోర్ వేయించాలని పేర్కొన్నారు. పట్టు పురుగుల పెంపకం కోసం సన్నద్ధం కావాలని, రైతులకు ఉపయోగపడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి లత, అధికారులు లోకేష్, జగన్, సత్యం తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

## అన్ని శాఖల సమన్వయం తో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు ఆపాలి కలెక్టర్ డా,సత్య శారద



**వరంగల్ మే20(మనవార్త ప్రతినిధి):** వరంగల్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం మల్టీ మెంబర్ అప్రొప్రియేట్ అథారిటీ మీటింగ్ కలెక్టర్ చాంబర్లో నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మీటింగ్ యొక్క ఎజెండా గురించి వివరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై దృష్టి సారించాలి అని తెలిపినారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా భ్రూణ హత్యలు జరగకుండా చూడాలన్నారు. వరంగల్ జిల్లాలోనీ కొన్ని మండలాలలో లింగ నిర్ధారణ చేయడం వలన అక్కడి సెక్స్ రేషియో నిష్పత్తి చాలా వ్యత్యాసమున్నదని. వ్యత్యాసం వలన భవిష్యత్తు తరాలకు సమస్యలు ఎదురవుతాయని తెలిపినారు. కార్యక్రమం లో కోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి డీసీపీ, అంకిత్ కుమార్ సంక్వాలే, ఎన్జీఓ మండల పరశురాములు,మామునూరు ఏసిపి తిరుపతి, ఆచార్య, అనిల్ కుమార్ ,ఇన్స్పెక్టర్ వెంకన్న, శ్రీదేవి ఇన్స్పెక్టర్ సిసిఆర్బి కమలాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సు




**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు ఆదేశాల మేరకు మంగళవారం రోజు అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సును భువనగిరిలోని జగదేవపూర్ రోడ్డులో కార్మిక సెంటర్ మరియు హుస్నేనాబాద్ ఐకెపి సెంటర్ లో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు జిల్లా న్యాయస్థాన సంస్థ కార్యదర్శి వి.మాధవిలత అసంఘటిత కార్మికులకు చట్ట పరమైన హక్కులు , ఇ-శ్రమ్ గురించి వివరించి అలాగే కార్మిక గుర్తింపు కార్డులను తీసుకున్నట్లయితే వారికి రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ పథకాలపై లబ్ధి పొందవచ్చని తెలియజేస్తూ అసంఘటిత కార్మికులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు తీసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్. జైపాల్ , డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.శంకర్ , న్యాయ సహాయ న్యాయవాదులు ప్రకాష్ రెడ్డి , రాజశేఖర్ , నాగరాజు , సాయి శ్రీనివాస్ లు , పి.ఎల్.వి.బి రాంబాయి కార్మికులు పాల్గొన్నారు.

## ఓరుగల్లులో కాకతీయ 22వ మహారాజ్ శ్రీ కమల్ చంద్ర భంజ్ దేవ్ కాకతీయ పర్యటన



**హనుమకొండ మే20(మనవార్త ప్రతినిధి):** ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భస్కర్ తో కలిసి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది కమల్ చంద్ర భంజ్ దేవ్ కి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయన పోచమ్మ మైదాన్ సెంటర్లోని మహారాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాలలు వేసి. నివాళులు అర్పించారు. ఖిలా వరంగల్ కోటలోని స్వయంభు శంభు లింగేశ్వర ఆలయంలోని శివునికి ప్రత్యేక పూజలు చేశారు. చతుర్ముఖ శివలింగానికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం వేయి స్తంభాల ఆలయంలోని రుద్రేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు. అనంతరం రెడ్డిపురంలోని టార్చ్ సంస్థ వ్యవస్థాపకులు అరవింద్ ఆర్య ఇంటిని సందర్శించారు. మీట్ గ్రీట్ కార్యక్రమ నిర్వహణ. నక్కలగుట్ట లోని హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాల్లో. ఓరుగల్లు నగర ప్రజలతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మహారాజును పలు విషయాలపై వారితో చర్చించారు. సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని కోరారు. ప్రపంచానికి విజ్ఞానాన్ని, సాంప్రదాయాలను, సంస్కృతిని పరిచయం చేసిన మహోన్నత దేశం భారతదేశం అని అన్నారు. ప్రపంచ దేశాలకు భాష లిపి లేనప్పుడే మనం భాష ను,లిపిని ఉపయోగించామని తెలిపారు. ఓరుగల్లులో నిర్మించనున్న విమానాశ్రయానికి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని గతంలోనే ప్రధాని నరేంద్రమోదీ ని కోరినట్టు తెలిపారు. కాకతీయుల సంపద అయిన కోహినూరు వజ్రాన్ని సైతం బ్రిటన్ నుంచి తెప్పించే ప్రయత్నం చేయాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు. భారతదేశ,తెలంగాణ పురాతన కట్టడాలను, వారసత్వ సంపదలను పరిరక్షించి భావితరాలకు అందించాలని కోరానని వివరించారు. వారసత్వ సంపదను, మన సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉ ంటుందని అన్నారు. భావితరాలకు మన సంస్కృతిని, సాంప్రదాయాలను,వారసత్వ సంపదను, చారిత్రాత్మక కట్టడాలను, దేశ చరిత్ర గురించి తెలపాల్సిన అవసరం ఉందని అన్నారు మన ఆచార వ్యవహారాలను మనమే కాపాడుకోవాల్సి ఉంటుందని అన్నారు. బస్తర్ దసరా పండుగను 72 రోజులపాటు నిర్వహిస్తామని అన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి కొండత బలం..



**జమ్మికుంట, మే 20( మన వార్త ప్రతినిధి)టీ**
కాంగ్రెస్ పార్టీనీ సంస్థాగతంగా బలోపేతం చేయడానికి సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలు ఉ పయోగపడతాయని కరీంనగర్ జిల్లా పీసీసీ పరిశీలకులు,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నమిండ్ల శ్రీనివాస్,పిన్నింటి రఘునాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన హుజురాబాద్,వీణవంక,జమ్మికుంట,ఇళ్ళందకుంట మండలాల పరిధిలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి కొండత బలమని,ఐక్యతతో పని చేసి విజయతీరాలకు చేరాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ప్రతి మండలాల్లో బ్లాక్ కాంగ్రెస్,మండల,పట్టణ,గ్రామ శాఖ అధ్యక్షుల కొరకు అభ్యర్థనలు తీసుకున్నామని,కిందిస్థాయిలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల,పట్టణ,అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్,బ్లాక్ కాంగ్రెస్,అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలి ఎమ్మెల్యే,ఎమ్మార్వో కు వినతి




**వరంగల్ మే20(మనవార్త ప్రతినిధి):** వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి 14 వ డివిజన్, వర్ధన్నపేట నియోజకవర్గం లోని ఎన్టీఆర్ నగర్ కాలనీవాసులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ లను కలసి వినతి పత్రం అంద జేశారు. కాలనీలలో సీసీ రోడ్ల అభివృద్ధి, కమిటీ హాల్ నిర్మాణం చేయాలని, స్మశాన వాటిక ప్రారంభించాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షులు ఈర్ల రాజేందర్ మాట్లాడుతూ సుమారుగా 25 ఏళ్ల నుండి ఇబ్బందుల్లో ఉన్నామని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, షాజది, ఎలేంద్ర,ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కాలువలు ప్రాజెక్టుల పై సమీక్ష సమావేశం



**–సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
సాగునీటి కాలువలపై , ప్రాజెక్టుల నిర్మాణం పై హైదరాబాద్ లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో మంగళవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల స్యామల్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు. భువనగిరి నియోజక వర్గంలోని కొన్ని బునాదిగాని కాలువలు , ఆలేరు నియోజకవర్గ తుర్కపల్లి మండలంలోని గంధ మల్ల ప్రాజెక్టుపై పలు విషయాలు అధికారులతో చర్చించారు. తొందరలోనే గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహకలు జరుగుతున్నాయన్నారు. బునది గాని కాలువ నిర్మాణం పనులు పై చర్చించారు.

## డెంగ్యూ వ్యాధి నియంత్రణ పై అవగాహన



**గంభీరావుపేట, మే 20 మన వార్త ప్రతినిధి.**
**–డెంగ్యూ వ్యాధి నియంత్రణ, పారిశుధ్య పనులపై మంగళవారం..**
గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తుగా డెంగ్యూ నియంత్రణ తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. వర్షాకాలం రానున్నందున డెంగ్యూ రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని సన్నదానం కావాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని వార్డులలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వాటిని నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు. జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్న ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇళ్లలో ఉన్న నీటిని నిలవలను గుర్తించి మాఫింగ్ చేయాలని, చేపట్టి ప్రతి మంగళ, శుక్ర వారాల్లో డ్రైడే కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. అధికారులు తమ పరిధిలోని వార్డుల్లో ప్రజలకు ఆరోగ్యం పరిశుభ్రత దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలపై వార్డుల వారిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని వైద్య సేవ అందించాలని కోరారు. అనుమానం వచ్చిన వారి నుండి రక్త నమోనాల సేకరించి పరీక్ష నిమిత్తం పంపించాలని అన్నారు . డ్రై డే కార్యక్రమం కింద నిలువ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిలువ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్, సి హెచ్ ఓ రమేష్ లతోపాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భువనగిరిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం




**-భువనగిరి పట్టణ విద్యుత్ శాఖ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అయిన విద్యానగర్ , బంజారాహిల్స్ , తారకరామ నగర్ , ప్రగతినగర్ మరియు పహాడినగర్ ప్రజలకు తెలియజేయడం ఏమనగా 11 లైన్స్ మెయింటెనెన్స్ పనుల నిమిత్తము మంగళవారం రోజు ట్రీ కటింగ్ చేయడం జరుగుతుంది.. కావున తేదీ 21/05/2025 బుధవారం రోజున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పైన పేర్కొన్న ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఇట్టి విద్యుత్ అంతరాయానికి భువనగిరి పట్టణ ప్రాంతంలో ప్రజలందరూ సహకరించగలరని భువనగిరి పట్టణ విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.


# శ్రీ దుబ్బ మల్లన్న దేవస్థానం అభివృద్ధి పనులకై వినతి



**జమ్మికుంట, మే 20( మన వార్త ప్రతినిధి):**

శ్రీ దుబ్బ మల్లన్న దేవస్థానం అభివృద్ధి పనులకై కోసం ఒగ్గుపూజారులు ప్రణవ్ బాబు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ ధర్మారం లోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధి పనులు ఆలయ రాజగోపురం శాలహారం,ఆలయం చుట్టూ మూడు ప్రహరీ గోడ,ఆలయం ముందు రెండు విద్యుత్ స్తంభాలు,ఆలయానికి రెండు వాటర్ ట్యాంకులు,రెండు బోర్లు అభివృద్ధి పనులను చేయించగలరని ఆలయ పూజారులు మరియు ఆలయ ఒగ్గు పూజారులు మేడిపల్లి వెంకన్న, మేడిపల్లి ఓదెలు, మేడిపల్లి శ్రీనివాస్, ఏనుగుల రాజ కొమురయ్య ఏనుగుల ఐలయ్య లు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ను కోరారు.

# బసవేశ్వరుడి పేరు పెట్టడమే సమంజసం



**జహీరాబాద్, వేం 20 (మన వార్తా)**

జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ కి విశ్వ గురువు బసవేశ్వరుడి పేరు పెట్టాలని లింగాయత్ సమాజ్ తెలంగాణ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంది. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నందున, బ్రిడ్జి కి ఆయా పేర్లు పెట్టాలని పలు సామాజిక సంఘాల తరపున ప్రతిపాదనలు వినిపిస్తున్నాయని, జహీరాబాద్ ప్రాంతంలో బసవేశ్వరుడి ని ఆరాధించే ప్రజలు అధిక శాతంలో ఉన్నారని, వారి అభిష్టాన్ని గౌరవించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బత్తుల మహేందర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫోరం



**-ప్రభుత్వం ఈ ఘటనపై న్యాయ విచారణ చేపట్టాలి...**

**కరీంనగర్,మే 20(మనవార్త)**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బత్తుల మహేందర్ ఎమ్మెస్సీ బీఈడీ చదివి ఏ ఉద్యోగమూ రాక స్థానికంగా కూల్ డ్రింక్స్ ని హోల్ సేల్ గా సరఫరా చేస్తూ జీవనం గడుపుతున్న చిరు వ్యాపారి,కులం రీత్యా ఎస్సీ మాదిగ. ఈ నెల ఎనిమిదవ తేదీన అతనిపై జరిగిన సైదాపూర్ పోలీసులు అకారణంగా దాడి చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే హ్యూమన్ రైట్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిళ్ల రంజిత్ కుమార్ మరియు వేదిక సభ్యులు కొయ్యడ కొమరయ్య, ముక్కెర సంపత్, కన్నూరి సదానందం, బిక్షపతి, సమ్మెట అచ్యుత్ లతో కూడిన నిజ నిర్ధారణ బృందం గొల్లగూడెం లోని బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మణపల్లి గ్రామం, సోమారం శివారులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా పని మీద వెళ్లి తిరిగి వస్తున్న మహేందర్ ను ఆపారు. ఫోన్ లో మాట్లాడుతూ పోలీసులకు భయపడటం లేదన్న అహంతో ట్రైనీ సబ్ఇన్స్పెక్టర్ భార్గవ్ గౌడ్, కానిస్టేబుల్స్ ఆకాశ్ రెడ్డి, రవికుమార్ లు మహేందర్ పై అన్యాయంగా దాడి చేసి కొట్టారు. అతని రెండు చెవులపై బలంగా అనేకసార్లు మోదటం వలన రెండు చెవుల్లో కర్ణభేరీలు పగిలిపోయి రక్తం ధారలు కట్టింది. రెండు చెవులలో ఇప్పుడు వినికిడి శక్తి తగ్గిపోయింది. కండ్ల చుట్టూ, వీపుపైన తీవ్రమైన గాయాలు కనిపిస్తున్నాయి.రక్తస్రావమవుతున్నా ఆపకుండా కొట్టడమేగాక, అదే రోజు రాత్రి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసిన మహేందర్‌ను పోలీసులు నిర్బంధించి, బెదిరించి, ఆయన చేతనే అక్రమంగా క్షమాపణ పత్రం రాయించుకున్నారు. ఈ చర్యలు భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులనాన్నిటినీ అవమానించే విధంగా ఉన్నాయి. ఈ దౌర్జన్యాన్ని హ్యూమన్ రైట్స్ ఫోరం తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వాలు పోలీసు వ్యవస్థను ప్రజలపై దాడికి ఆయుధంగా వాడుకోవటం, అదే అదనుగా పోలీసులు ఇష్టారాజ్యంగా, దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తూ పౌరుల గౌరవాన్నీ, హక్కులనూ కాలరాయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాలుగా భావించవలసి వస్తుంది. దాడి మానవ హక్కుల పైననే కాక, రాజ్యాంగ విలువలపై, సామాజిక న్యాయంపై, ప్రజాస్వామ్య సాంప్రదాయంపై కూడా దాడి. బాధితుడి ఒంటిపై ఉన్న గాయాలను, మెడికల్ రిపోర్టులను, వాంగ్మూలాలను స్వీకరించి ఇది కచ్చితమైన హక్కుల ఉల్లంఘనగా పరిగణిస్తూ, ఈ దుర్ఘటనపై రాష్ట్ర మరియు జాతీయ మానవ హక్కుల కమిషన్లకు, ఎస్సీ ఎస్టీ కమిషన్లకూ అధికారికంగా ఫిర్యాదు చేస్తున్నాము అన్నారు. అలాగే ఇది ఒక స్పష్టమైన రాజ్యహింస చర్యగా, ఎస్సీ ఎస్టీ అత్యాచార పరిధిలోకి వచ్చే నేరంగా నిర్ధారిస్తున్నాము.ఈ ఘటనపై స్వతంత్ర న్యాయవిచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.భవిష్యత్తులో అతనికి లేదా అతని కుటుంబానికి ఎటువంటి బెదిరింపులు లేకుండా భద్రత కల్పించాలి. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిళ్ల రంజిత్ కుమార్ మరియు వేదిక సభ్యులు కొయ్యడ కొమరయ్య, ముక్కెర సంపత్, కన్నూరి సదానందం, బిక్షపతి, సమ్మెట అచ్యుత్, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో వైభవంగా ప్రారంభమైన పెద్ద జయంతి వేడుకలు



**-పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..**

**-పార్కింగ్, ప్రసాదం కౌంటర్ల వద్ద భక్తుల ఇబ్బందులు..**

**మల్యాల. మే 20(మన వార్త ప్రతినిధి)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు మంగళవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవ, ఆరాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా మంగళవారం భద్రాచలం శ్రీ సీతారాముల ఆలయం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను, తలంబ్రాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం డప్పు చప్పుల్ల నడుమ స్వామివారికి సమర్పించారు.





కళాకారులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. దేవస్థానంకు వచ్చే భక్తులు తమ వాహనాలని గుట్టపైన వై జంక్షన్ వద్ద ఇష్టానుసారంగా పార్క్ చేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఘాట్ రోడ్డు, జేఎన్టీయూ రోడ్ల నుంచి వచ్చి పోయే వాహనాలకు అడ్డుగా పార్కు చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అధికారులు వాహనాలను సక్రమంగా పార్కింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ప్రసాదం కౌంటర్ల వద్ద భక్తులు బారులు తీరారు. భక్తులు భారీగా వచ్చిన ఏడు కౌంటర్లు ఉన్నప్పటికీ కేవలం రెండే కౌంటర్లు ఓపెన్ చేశారని, గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని భక్తులు మండిపడుతున్నారు. స్వామివారి దర్శనమైనా ఇంత సమయం తీసుకోలేదని, కానీ ప్రసాదం తీసుకోవడానికి చాలా సమయం పడుతుందని భక్తులు ఆవేదన చెందారు. రద్దీ దృష్ట్యా అధికారులు ప్రసాదం కౌంటర్లను పెంచాలని భక్తులు కోరుచున్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు..




**జమ్మికుంట, మే 20( మన వార్త ప్రతినిధి):**

పరీక్ష రాయడానికివెళ్ళిన విద్యార్థిని ఇంటికి తిరిగి రాలేదని విద్యార్థిని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంటకు చెందిన రైల్వే ఉద్యోగి దేవి నర్సింగ్ లాల్ అనే అతనికి ఇద్దరు కూతుర్లు చిన్న కూతురు దేవి చందన లాల్ ( 25) పట్టణంలోని సాయిరాం డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతుంది. రెండు సబ్జెక్టులు ఫెయిల్ అవ్వగా తనకు పరీక్ష ఉన్నదని 19 తేదీన ఇంట్లో చెప్పి కాలేజీ వెళ్లి సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో తన బంధువులకి, స్నేహితులకి ఫోన్లు చేయగా ఆచూకీ దొరకలేదని చందన లాల్ తండ్రి మంగళవారం ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# 'థగ్ లైఫ్' వచ్చే నెల 5 న ప్రపంచవ్యాప్తంగా విడుదల




మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్ లో తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'థగ్ లైఫ్' వచ్చే నెల 5 న ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రాంతీయ భాషల్లో గ్రాండ్ గా విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే.ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్ ని రీసెంట్ గానే విడుదల చేయగా, దానికి మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. ఈ చిత్రం లో కమల్ హాసన్ తో పాటు తమిళ యంగ్ హీరో శింబు కూడా నటించాడు. ఇందులో ఆయన కమల్ కి పెంపుడు కొడుకుగా కనిపించబోతున్నాడు. అయితే సెన్సార్ కి వెళ్లే ముందు ఈ సినిమాకు సంబంధించిన ఫైనల్ కాపీ ని రీసెంట్ గానే కమల్ హాసన్ కొంతమంది సినీ ప్రముఖులకు, మీడియా మిత్రులకు వేసి చూపించాడట. వాళ్ళ నుండి వచ్చిన రెస్పాన్స్ ఇప్పుడు కోలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కథ విషయానికి వస్తే కొత్తదనం ఏది లేదట. కమల్ హాసన్ అసాంఘిక పనులు చేసే ఒక క్రిమినల్. అతనికి ఒక ఆపరేషన్ లో ఉన్నప్పుడు చిన్న పిల్లాడు(శింబు) దొరుకుతాడు. ఆ పిల్లాడు కమల్ హాసన్ కి ఎంతో నచ్చి తనతో పాటు పెంచుకుంటాడు. ఆ పిల్లాడు పెరిగి పెద్దయ్యాక కమల్ హాసన్ తో కలిసి ఆ చీకటి సామ్రాజ్యాన్ని ఏలడానికి సిద్ధం అవుతాడు. ఈ గ్యాప్ లో అతనికి ఆ చీకటి సామ్రాజ్యానికి నేనే ఏకైక రాజుని అవ్వాలనే కోరిక పుడుతుంది. ఆ కోరిక కారణంగా తండ్రీకొడుకుల మధ్య ఏర్పడిన సంఘటనలు, ఆ సంఘటనలు వీళ్ళిద్దరిని భద్ర శత్రువులుగా ఎలా మార్చాయి?, చివరికి తండ్రి గెలిచాడా?, లేకపోతే కొడుకు గెలిచాడా అనేది ఆసక్తికరంగా ఉండబోతుంది అట. సినిమా రొటీన్ స్టోరీ అయ్యినప్పటికీ మణిరత్నం మార్క్ టేకింగ్ అడుగడుగునా కనిపిస్తుందట. ఆద్యంతం ఉత్కంఠ భరితంగా, ఒక ఎమోషనల్ రోలర్ కోస్టర్ లాగా ఈ సినిమా ఉండనుంది అని సమాచారం.అయితే ఈ చిత్రం క్లైమాక్స్ మాత్రం కనీవినీ ఎరుగని రీతిలో ఉండబోతుందట. ఎవ్వరూ ఊహించలేరట కూడా. ఏమిటి ఆ క్లైమాక్స్ అనేది తెలియాలంటే మరో రెండు వారాలు ఆగాల్సిందే. మణిరత్నం అంటే ఒక బ్రాండ్, ఆయన నుండి ఒక సినిమా విడుదల అవుతుందంటే నటీనటులు ఎవరో కూడా చూడకుండా థియేటర్స్ కి వెళ్లిపోతుంటారు ఆడియన్స్. అలాంటిది ఆయన ఏకంగా ఇప్పుడు కమల్ హాసన్, శింబు లాంటి హీరోలతో కలిసి సినిమా చేసాడు. ఇక అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో మీరే ఊహించుకోండి. తెలుగు లో ఈ సినిమాపై చెప్పుకోదగ్గ అంచనాలు అయితే ఏర్పడలేదు కానీ, హిందీ లో మాత్రం భారీ రేంజ్ లో ఉన్నాయి. మరి ఆ రేంజ్ ని అందుకుంటుందా లేదా అనేది చూడాలి. విక్రమ్ తర్వాత కమల్ హాసన్ చేసిన 'ఇండియన్ 2' కమర్షియల్ గా పెద్ద ఫ్లాప్ అయ్యింది, ఆ సినిమా తర్వాత రాబోతున్న చిత్రమిది, ఇది హిట్ అవ్వడం కమల్ హాసన్ కి అత్యవసరం అనొచ్చు.